# ఆకలి! డబ్బు కావాలి!




డాక్టర్ సమ్మన్నవార్ రమేష్ బాబు

ప్లాట్‌ఫామ్ కిటకిటలాడిపోతోంది - కాలుతున్న కడుపు కుతకుత లాడుతున్నట్లు. కేకలేస్తూ అటూ ఇటూ పరుగులుతీస్తున్న జనం- కడుపులో ఎలుకలు పరుగెడుతున్నట్టు

ఎవరికివారే ఈ మహానగరంలో!

ఎవరి గోడు వారిది ఎవర్నీ ఎవరూ పట్టించుకోరు. ఎందుకో అసలు మనుష్యుల్లా ప్రవర్తించరు ఉదయాన్నే కీ ఇస్తే రాత్రి పడుకొనేదాక ఆడే ఆటబొమ్మల్లా బ్రతుకుతూ ఉంటారు!

మోస్ట్ మెకానికల్ లైఫ్. ఈ చెయిన్‌లో ఎక్కడ కనిపిస్తాయి ఆదరణ, ఆప్యాయత, అభిమానమూను!

కాలంతో ఎంత మార్పు! మనిషిని మనిషిగా గుర్తించే రోజుల కూడ పోయాయి! అసలు మనిషిని మనిషి నమ్మడం లేదు కారణాల ఏమైతేనేం మానవత్వం అనే మాట నిఘంటువుల్లో మాత్రమే నిల్చుకొని ఉంది!

ఎంతసేపూ డబ్బు! డబ్బు! డబ్బు!

డబ్బే దైవమైపోయింది ఆ డబ్బుతో చదువును కొంటారు ఆ డబ్బుతో ఉద్యోగాన్ని కొంటారు అ డబ్బుకోసం వ్యక్తిత్వాన్ని "అమ్ముకొంటారు" (అందమైన భాషలో సంప్రదాయవాదినని చెప్పకొంటూ కట్నమని, కానుకని, లాంఛనమని, ఏదో ముచ్చటని మొ

నికి డబ్బును లాగుతూ ఉంటాడు (ప్రతి మనిషీ! ఎక్కడో అసలు సిసలు మనీషి!)

ఆ డబ్బుకోసం మరో మనిషి ప్రాణంతో, ప్రాణంలాంటి మానంతో సయితం ఆటలాడుకొంటూ ఉంటారు.

వాట్యెకర్స్! నాట్ టు ద ఇండివిడ్యుయల్, బట్ టు ది నేషన్ ఇట్‌సెల్ఫ్!

దీనికి తగినట్లు పాపులేషన్ ఎక్స్‌ప్లోషన్!

అర్థంకాని టెన్షన్!

ఉద్యోగాలు దొరకక్క, తిండి దొరకక్క, చివరికి నిలబడేందుకు రెండడుగుల స్థలంకూడ దొరకక్క, అంగలారుస్తున్న ఎందరో పౌరులు - అట్లు ఉడికినట్లు ఉడికిపోతున్నారు

ఏ విప్లవాలు వస్తాయోనని భయం!

అయినా నెత్తి మీద హిమాలయపర్వతమంత జడత్వం, ఒంట్లో మూడు సముద్రాలంత సహనం పుణికిపుచ్చుకొన్న భారతీయుడు అంత త్వరగా ఎదురుతిరుగుతాడా అని చాలమందికి సందేహం! అది కొంత వరకు నిజం కూడ!!

ఆకలి! ఆకలి! ఆకలి!

దీన్ని భరించడం నావల్లకాదు, చనిపోవాలనిపిస్తుంది

ఎన్నిసార్లని మునిసిపల్ పంపునీళ్ళు త్రాగను, నిజంగానే చనిపోతాను [అ నీట్లో చేపలు, నీటిపాములు అధాటుగా తనిఖీకి వస్తుంటాయి, మస్కిటో లార్వేగురించి వేరే సర్వే జరిపించనక్కరలేదు!]

ఓ భారతదేశమా! నన్నెందుకు కన్నావ్!

పాపం! అదేం చేస్తుంది నన్ను కన్నది అది కాదుకదా! అసలు, అసలు ఎవర్నినీ ఏం లాభం! నా కర్మ, నా శ్రాద్ధం, నా పిండాకూడు ... ... ...

"బాబూ!" అన్న సుపరిచితమైన పిలుపు.

అమృతధార కురిపిస్తున్న కంఠధ్వని, సందేహంలేదు రాధాకృష్ణగారే! మా మాష్టారు!

"ఏంటి! ఇక్కడున్నావ్! ఊరికెళ్తున్నావా లేకమీవారెవరైనా వస్తున్నారా?" - అదే స్టయిల్ కళ్ళజోడు సర్దుకొని, కండువా సరిచేసుకొని

ఏం చెప్పను! ఆకలికి తట్టుకోలేక ఇటుగా వచ్చానని చెప్పనా?

"ఏంచేస్తున్నావ్ బాబూ? ఇప్పుడ్నివ్వు!" సూట్‌కేస్ దగ్గరగా జరుపుకొంటూ అడిగారు.

"యమ్మే అయిపోయిందండి, టయిప్ రైటింగు హైయ్యర యింది, షార్ట్‌హ్యాండ్, లోయరైంది పాపులేషన్ స్టడీస్‌లో, ఎడల్టు ఎడ్యుకేషన్‌లో డిప్లొమాలున్నాయి అయినా ... అయినా ఉద్యోగం రాలేదు మాష్టారు! వస్తుందన్న ఆశకూడలేదు సార్" - ఎంత వద్దనుకొన్నా దుఃఖం వచ్చేసింది

బ్రాహ్మణుని వృత్తి భిక్షాటనేనా?

ఆయన నవ్వాడు

"చూడు బాబు! గుండె ధైర్యం, ఆత్మబలం చాలముఖ్యం సహనమనేది ఉంది చూచావు అది అత్యంత ముఖ్యం ఈ మూడు నీ సొంతం చేసుకున్నావో దైవానుగ్రహం తప్పకుండా నీకు కలుగుతుంది. అధైర్యపడక ధీటుగా సాగిపో ధైర్యంగా తలెత్తు. పదిమందిలో గర్వంగా నిలబడు" - వెన్నుతట్టి సినిమా డైలాగులు చెప్పాడా మాష్టారు!

"ఆకలై చచ్చిపోతూ ఉంటే గుండె, ఆత్మ, దేవుడు నాన్‌సెన్స్! కాలేకడుపుకు పిడికెడు కూడు కావాలి! అది ముఖ్యం. మిగతాదంతా పైత్యం" - బయటికి అనే ఓపిక లేక నాలో నేనే అనుకొన్నాను

"ఏంటి బాబూ! డల్‌గా ఉన్నావు ఒంట్లో బాగుండలేదా?" మాష్టారి పరామర్శ

"బాగానే ఉంది, ఏదో తలనొప్పి అంతే!" - అసహనం

"కాఫీ త్రాగొద్దాం దా!" -మాష్టారు బలవంతంగా క్యాంటీన్‌కు పిలుచుకొని వెళ్ళారు రెండు నెస్ కాఫీలకు ఆర్డరిచ్చారు. కాఫీ త్రాగుతున్నాను కాని ఎలా త్రాగుతున్నానో నాకే తెలియడం లేదు ఒళ్ళంతా తూలిపోతోంది.

బిల్ ఇచ్చేటప్పుడు మాష్టారి పర్సువంక చూచాను. కట్టలు జిగేలు మన్నాయి అన్నీ వందరూపాయల నోట్లే.

మత్తు వదిలినట్లైంది

ఆకలి! ఆకలి! డబ్బు కావాలి! డబ్బు కావాలి!

అంతా అస్తవ్యస్తంగా ఉంది

ట్రయిన్ కదలడానికి సిద్ధంగా ఉంది. మాష్టార్ని సీట్ దగ్గరికి పిల్చుకొని వెళ్ళాను

"నీకేమీ బెంగపెట్టుకోవద్దు. ఉద్యోగం తప్పకుండా వస్తుంది సరేనా !" – నాకు ధైర్యం చెప్పారు

ఇక చాలన్నట్లు నాలోని ఇంజన్ కేకేసింది.

ట్రయిన్ బయలు దేరింది. "వస్తానండీ మాస్టారూ !"– అంటూ టాటా చెప్పాను.

రైలు వెళ్ళిపోయింది స్టేషన్ బైటపడ్డాను ఉరకల పరుగుల మీద న్యూ కృష్ణా కేఫ్‌లోకి దూరాను పుల్ మీల్స్ విత్ కర్డ్ కడుపు నిండా తిని మాస్టారుగారి పర్స్ తీసి బిల్ పే చేసి కిళ్లీ నములు కొంటూ పార్క్ వైపుకు నడిచాను

పర్సులో ఎంతుందో లెక్క పెట్టాను కచ్చితంగా ఏడొందలా ఇరవై ఆరురూపాయల పదిహేను పైసలు

ఆనందంతో మనసు గంతులేసింది

అసహ్యంతో అంతరాత్మ ఎదురు తిరిగింది

నోరు నొక్కబోయాను లాభం లేకపోయింది.

"మాస్టారి పర్సు కొట్టేస్తావా ? సిగ్గు లేదూ !"

ఆకలి ! ఏం చేయను

నీకు చదువు చెప్పాడే !" –

నిజమే ! మరి ఆకలి ! ! డబ్బుకావాలి ! !

"ప్రపంచంలో ప్రతి ఒక్కడికీ ఆకలుంది వాళ్లూ నీలాగే దొంగతనం చేస్తున్నారా ?" –

మరి నాకు ఉద్యోగంలేదు.

"అందరికీ ఉద్యోగాలు దొరుకుతున్నాయా ?" –

వారికి డబ్బులుండవచ్చు

"డబ్బు ఎంతమందికుంది! ? అద్దో ! ఆ బిక్కచిక్కిన వృద్ధుడివద్ద డబ్బుందా ?" –

లేకేం ఉంటుంది

"సరే ! ఆ రిక్షావాని దగ్గర !"

ఏమో ! నాకు తెలీదు

"ఆ వృద్ధుడు చదువురాని వాళ్ళకు జాబులు రాసి పెడు తున్నాడు ఈ రిక్షావాడు కష్టపడి సంపాదిస్తున్నాడు. కట్టెలు కొట్టే వాడు, మూటలు మోసేవాడు, బూట్ పాలిష్ చేసేవాడు, పాలసీసాలు పంచేవాడు, పేపర్ వేసేవాడు, ఇస్త్రీ చేసేవాడు – వీరందరూ ఎలా? ఎలా బతుకుతున్నారు ? మాట్లాడవేం ?" –

...... ...

"నీవు చదువు కొన్నావు ఉద్యోగం రాలేదు. పోతేపోనీ క పడలేవూ ? చెమటోడ్చి సంపాదించలేవూ ? " –

... ......

"సత్యహరిశ్చంద్రుని కథ చదివావా ? శ్రీరామచంద్రుని క విన్నావా ? మహాత్మాగాంధీ తెలుసా ? కార్ల్ మార్క్స్ తెలుసా?

తెలుసు వాళ్ళేకాదు సుభాష్ చంద్రబోస్ తెలుసు భగత్‌సిం తెలుసు అల్లూరి సీతారామరాజు తెలుసు అజాద్ చంద్రశేఖర్ కూ తెలుసు

"తెలిస్తే ఈ పనెందుకు చేసావ్ ?" –

వాళ్లకి ఆకలై ఉంటే, అన్నం లేకుండా మాడిఉంటే ...

"షటప్ ! వాళ్లు ఆకలిని జయించిన వాళ్లురా ! వాళ్ళను కిం పరుస్తావా ? అప్టరాల్ ! ఆకలిని చంపుకోలేని వాడివి నిన్ను నీవే చంపుకొంటావ్ ? ఆకలి ప్రపంచమంతా ఉంది అందుకని ప్రప చాన్నే దగా చేస్తావా ? నో. యూ మస్ట్‌నాట్ డూ యిట్ !"

మరి బ్రతకడమెలా ?

"మంచి ఉద్యోగం దొరికే వరకు కాయకష్టం చెయ్ నీ కడు నీవు నింపుకో అంతే కాని ఇలా నీచంగా మాత్రం బ్రతుక్క. దేశ పరువుని మంట గలపకు"

.........ఆ పర్సులో ఆడ్రసుంది నీవు ఖర్చు పెట్టి మొత్తం కలిపి ...ఎలా అంటావా ? రిక్షా త్రొక్కు, మూటలెత్తు ఎలాగైనాసరే మాష్టర్‌గారికి పంపించెయ్. క్షమాపణఅడుగు" –

... ... ... ...

"మాట్లాడవేం?"

... ... ... ...

"ఎందుకని మాట్లాడవు?"

సిగ్గుగా ఉంది.

"వెధవపని చేసినప్పుడు సిగ్గులేదుకాని, చేసిన తప్పును తెలుసు కొని, మళ్ళీ చేయకూడదని నిర్ణయించుకొనేటప్పుడు సిగ్గువేస్తోందా?"

... ... ... ...

"నే చెప్పినట్లు చేస్తావా ? చెయ్యవా ? "

... ... ... ...

"నీకు చదువు చెప్పిన మాష్టర్రా" –

... ... ... ...

"నీకు తానాజీని గురించి, శివాజీని గురించి, బ్రిటిష్‌సామ్రాజ్య
ంతను గురించి, క్విట్ ఇండియా ఉద్యమాన్ని గురించి, డార్విన్
ాదాన్ని గురించి, రజుల్ గణితాన్ని గురించి, పికాసో కళ గురించి
ాగో రచనలను గురించి తెలియచెప్పిన మాష్టర్రా!"

కాని ... కాని ... ఆకలి గురించి చెప్పలేదే ? డబ్బు అవస
న్ని గురించి నోరు విప్పలేదే !

"పిచ్చివాడా ! ఆకలి, దప్పిక, కామం అనేవి ఒకరు నేర్పేవి
దురా ! ప్రకృతే నీకు నేర్పుతుంది. వీటిని ధర్మానికి భంగం కలుగ
ండా అనుభవించాలి. ఇక డబ్బు విలువ అంటావా? అది నీకుగా నీవే
తెలుసుకోవాలి అంతేకాని వేటికీ లొంగిపోయి పశువులు కారాదు.
చెప్పు నీవు పశువ్వా ? " - ఊహుఁ ! కాదు ! కానేకాదు !

"అయితే చెప్పు ! నే చెప్పింది చేస్తావా ? చెయ్యవా ? "

చేస్తాను !

వారం రోజుల తరువాత మాష్టారు ఉత్తరం రాశారు

"బాబూ ! నీవు పర్సుతీసావని నా కప్పుడే తెలుసు. ఆకలి బాధ ఎలాంటిదో ఇంకా బాగా తెలుసు. అయితే ఆకలికన్నా అభిమానం ముఖ్యమని నీకు తెలియాలనే ఊరుకొన్నాను. నీ ధర్మం నిన్ను రక్షిస్తుంది ప్రస్తుతానికింతే ! " - అని వుంది అందులో

# ప్రబంధాలు

## శ్రీ వఝ్జల కాళిదాసు

సంకల్పం సంఘర్షణ
సమ్మేళనం సృష్టి రహస్యాలు !

విద్యుత్తరంగాలు విశృంఖలంగా
విజృంభించి ఘర్షణ పడితే
ఉలువడుతుంది
ఉలుగులు చిమ్మే మెరుపూ
వలం ఉక్కే
శనిపాతము !

చిన్న చిన్న చినుకుల సమ్మేళనమే
రు వాకలుగా సెలయేరులుగా
ప్రవాహములుగా మహానదులుగా
పరుగులు వారును
పయోధి జేరును !!

ఒక ఎదలో ఒదిగి ఒదిగి
మదిలో నెమ్మదిగా ఎదిగి ఎదిగి
మెదిలి మెదిలి కదను త్రొక్కుతూ
విజయోత్సాహంతో
వెడలే సంకల్పంలో
ప్రభవిస్తాయి
పదబంధాలు ప్రబంధాలు !!!